సాక్షి తిరుపతి

శుక్రవారం । 8 । డిసెంబర్ । 2023



తుపాను బాధితులకు అండ

తుపాను బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం తెలిపారు. - 8లో



ముంపు ప్రాంతాల పరిశీలన

గూడూరు నియోజకవర్గంలోని ముంపు ప్రాంతాలను పలువురు నేతలు, అధికారులు పరిశీలించారు. - 8లో



సురక్ష- పేదలకు రక్ష

జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు రక్షణగా నిలుస్తోంది. దీర్ఘకాలికంగా పేరుకుపోయిన సమస్యలను సైతం పరిష్కరిస్తోంది. - 8లో

న్యూస్‌రీల్

విద్యానగర్‌లో సీఎం హెలీప్యాడ్



హెలీప్యాడ్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి

కోట: వాకాడు మండలం, బాలిరెడ్డిపాళెంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించనున్నారు. ఈమేరకు కోట మండలం, విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ క్రీడామైదానంలో హెలీప్యాడ్ నిర్మాణానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. దీన్ని గురువారం తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి పరిశీలించి సిబ్బందికి సూచనలు, సలహాలు అందజేశారు. సీఎం రాక సందర్భంగా పోలీస్ యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్టు వెల్లడించారు. ఎస్పీ వెంట గూడూరు, నాయుడుపేట డీఎస్పీలు సూర్యనారాయణరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి ఉన్నారు.

శ్రీవారి దర్శనానికి 8 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ తక్కువగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు ఖాళీగా ఉన్నాయి. బుధవారం అర్ధరాత్రి వరకు 45,275 మంది స్వామివారిని దర్శించుకోగా 14,295 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.2.32 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 8 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

ఆర్టీసీకి రూ.1.5 కోట్ల నష్టం



మాట్లాడుతున్న డీపీటీఓ చెంగల్‌రెడ్డి

తిరుపతి అర్బన్: తుపాన్ కారణంగా జిల్లాలో మూడు రోజులపాటు ఎడతెరిపిలేని వర్షాల వల్ల ఆర్టీసీకి రూ.1.5 కోట్ల నష్టం వాటిల్లినట్టు డీపీటీఓ చెంగల్‌రెడ్డి తెలిపారు. గురువారం తిరుపతిలోని కార్యాలయంలో జరిగిన జిల్లాస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ సర్వీసులకు అవసరమైన మేరకు విడిభాగాలు సిద్ధంగా ఉన్నాయని, బస్సుల కండీషన్‌పై మెకానిక్‌లు దృష్టిపెట్టాలన్నారు. బస్టాండ్‌లోని దుకాణాల్లో ఎమ్మార్పీకే వస్తువులను విక్రయించాలని స్పష్టం చేశారు. 2020–22లో కోవిడ్ కారణంగా ఆర్టీసీ ఉద్యోగుల ప్రాణనష్టంతోపాటు పెద్ద ఎత్తున రాబడిని కోల్పోయినట్టు తెలిపారు. ఈ క్రమంలో ఆర్టీసీ రాబడిని పెంచడానికి సమిష్టిగా కృషి చేయాలని సిబ్బందికి పిలుపునిచ్చారు.

శాస్త్రోక్తంగా ఆకాశదీపం



కార్తీక దీపానికి పూజలు చేస్తున్న పండితులు, ఆలయ చైర్మన్

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురువారం ఆకాశదీపాన్ని శాస్త్రోక్తంగా వెలిగించారు. మొదట ఆలయంలోని ఊంజల్ సేవా మండపం వద్ద ఏర్పాటు చేసిన కార్తీక దీపానికి పూజలు చేశారు. అనంతరం స్థూపానికి జ్యోతిని అమర్చి ఆకాశదీపంగా ఎగురవేశారు. భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకున్నారు. పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాకు సీఎం జగన్



- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన
- బాలిరెడ్డిపాళెం బాధితులతో ముఖాముఖి
- నష్టపోయిన అన్నదాతలకు ఓదార్పు

తిరుపతి సిటీ, తిరుపతి అర్బన్: తుపాను ప్రభావిత ప్రాంతాలలో శుక్రవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించనున్నారు. ముందుగా వాకాడు మండలంలోని బాలిరెడ్డిపాళెం గ్రామంలో పర్యటించనున్నారు. అక్కడే తుపాను బాధితులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. వరదలకు గల కారణాలు, నివారణ మార్గాలను వారిని అడిగి తెలుసుకోనున్నారు. ఆ తర్వాత మండల పరిధిలో నష్టపోయిన పంటలను పరిశీలించనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు.

తీరని నష్టం

జిల్లాలో మిచాంగ్ తుపాన్ బీభత్సం సృష్టించింది. సుమారు 29 మండలాలను ముంచేసింది. తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, గూడూరు డివిజన్లలోని 167 గ్రామాలలో విద్యుత్, రాకపోకలకు అంతరాయం కలిగింది. అదేవిధంగా సుమారు 18 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పటికప్పుడు అమరావతి నుంచి జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంతో పెనుముప్పు తప్పింది. సుమారు 84 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి 6,478 మందితో పాటు 2,211 కుటుంబాలకు భోజనం, వసతి సౌకర్యాలు కల్పించారు. పునరావాస కేంద్రాల నుంచి ఇంటికి వెళ్లే బాధితులు ఒక్కొక్కరికీ రూ.1000, కుటుంబానికి రూ.2,500 చొప్పున అందజేశారు. ఇప్పటికే జిల్లాలో బాధిత కుటుంబాలకు రూ.53.98 లక్షల మేర అందించారు. దెబ్బతిన్న గృహాలకు ఒక్కో ఇంటికి రూ.10 వేల చొప్పున అందించారు.

మిచాంగ్ విధ్వంసం

వాకాడు/ చిల్లకూరు: గూడూరు నియోజకవర్గంలోని గూడూరు పట్టణం, రూరల్, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో మిచాంగ్ తుపాను విధ్వంసం సృష్టించింది. నీటి ఆదరవు ఉన్న ప్రాంతాలలో వర్షాలకు ముందే రైతులు వరి సాగుచేశారు. ప్రస్తుత వర్షాలకు పెద్దగా వరి దెబ్బతినకపోయినప్పటికీ ఆక్వా, ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. తుపాను తాకిడి నుంచి బయటపడి రెండు రోజులు అవుతున్నా ఇప్పటికీ అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఇవ్వలేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. చిల్లకూరు, చిట్టమూరు, కోట, వాకాడు మండల్లోని తీర ప్రాంతాలలో ఎక్కువగా సాగుచేస్తున్న ఆక్వా నీటి పాలు కావడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.

మునిగిన బాలిరెడ్డిపాళెం

స్వర్ణముఖికి వరద పెరగడంతో బాలిరెడ్డిపాళెం–గంగన్నపాళెం మధ్యలో ఉన్న పురాతన వంతెన మునిగిపోయింది. బాలిరెడ్డిపాళెం ఎడమ వైపున ఉన్న కరకట్టలకు సుమారు 65 మీటర్ల మేర గండి పడింది. దీంతో స్వర్ణముఖిలోని నీరు బాలిరెడ్డిపాళెం గ్రామంలోకి ప్రవేశించడంతో జన జీవనం అస్తవ్యస్తమైంది. గ్రామంలోని 850 కుటుంబాలలో సగానికిపైగా మునిగిపోయాయి. సుమారు 50 లక్షల విలువ చేసే నాలుగు పెద్దశ్లాబ్ ఇళ్లు వరదల్లో కొట్టుకుపోయాయి. 160 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. గ్రామంలో ఉన్న యూనియన్ బ్యాంకు కూడా వరద నీటిలో మునిగిపోయింది.

భారీ నష్టం

గూడూరు నియోజకవర్గంలో విద్యుత్‌శాఖకు భారీ నష్టం వాటిల్లింది. ప్రాథమిక అంచనాల మేరకు సుమారు రూ.6 కోట్ల మేర నష్టం వాటిల్లినట్టు అధికారులు చెబుతున్నారు. అలాగే వివిధ రకాల పంటలు 250 హెక్టార్లలో దెబ్బతిన్నాయి. వరి నారుమళ్లు 250 హెక్టార్లలో కొట్టుకుపోయాయి. 505 హెక్టార్లలో సాగులో ఉన్న రొయ్యలు పూర్తిగా వెళ్లిపోవడంతో సుమారు రూ.కోటి వరకు నష్టం వాటిల్లింది. అలాగే నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 50 కి.మీ మేర రహదారులు కొట్టుకుపోయాయి. దీంతో సుమారు రూ.15 కోట్ల మేర నష్టం వాటిల్లింది.

సీఎం షెడ్యూల్ ఇలా

తాడేపల్లి సీఎం నివాసం నుంచి ముఖ్యమంత్రి శుక్రవారం ఉదయం 8.30 గంటలకు గన్నవరం ఎయిర్ పోర్టుకు బయలుదేరుతారు. అక్కడి నుంచి 9.50గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని, అక్కడ ఏర్పాటు చేసిన హెలికాప్టర్ ద్వారా 10.25కు కోట మండలం హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. అనంతరం తుపాను ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి, బాధితులను పరామర్శిస్తారు.



బాలిరెడ్డిపాళెంలో వరదలో కొట్టుకుపోతున్న నూతన ఇల్లు

స్వశక్తితో ఎదగాలి



మహిళా శక్తి పథకం ద్వారా ఆటోలు పొందిన ఎస్సీ,ఎస్టీ మహిళలు

- జిల్లాలో తొలి విడతలో 15 మంది మహిళలకు ఆటోలు

తిరుపతి అర్బన్: స్వశక్తితో మహిళలు ఎదగాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఆటోలు అందిస్తున్నట్టు డీఆర్వో పెంచల కిషోర్ తెలిపారు. ఈ మేరకు విజయవాడ నుంచి సెర్ప్ (గ్రామీణ పేదరికి నిర్మూలన సంస్థ) సీఈఓ ఇంతియాజ్ అహ్మద్, గ్రామీణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ వర్చువల్ పద్ధతిలో ఆటోల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించగా.. తిరుపతి జిల్లా నుంచి డీఆర్వోతోపాటు డీఆర్‌డీఏ పీడీ జ్యోతి చేతులమీదుగా జిల్లాలోని 15 మండలాలకు చెందిన 15 మంది మహిళలకు ఆటోలు పంపిణీ చేశారు. రెండో విడతలో మిగిలిన 19 మండలాలకు ఆటోలు అందజేస్తామని తెలిపారు. ఈ ఆటోలకు వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఒక్కో ఆటోకు రూ.3,35,190 చొప్పున 15 ఆటోలకు రూ.48,69,070 వెచ్చించినట్టు తెలిపారు.



లబ్ధిదారులకు ఆటో కీ అందిస్తున్న డీఆర్వో, డీఆర్‌డీఏ పీడీ

జగనన్నకు రుణపడి ఉంటాం



లక్షల రూపాయలు పెట్టి ఆటోను కొనుగోలు చేసుకునే శక్తి లేదు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద మహిళలను ఆదుకోవాలనే ఉద్దేశంతో వడ్డీ లేకుండా రూ.3.35,190 విలువ చేసే ఆటోను ఇవ్వడం సంతోషకరం. ఇప్పుడు మా కుటుంబానికి ఇబ్బందులు లేకుండా సంపాదించుకుంటామనే ధైర్యం వచ్చింది. జగనన్నకు రుణపడి ఉంటా

-నదియా, పుత్తూరు, లబ్ధిదారురాలు

హర్షణీయం



జీవితంలో ఈ స్థాయిలో సంక్షేమ పథకాలను ఎవ్వరూ అందించలేదు. ఇప్పుడు కొత్తగా మహిళా శక్తి ద్వారా నేను ఆటోను పొందాను. ఎంతో సంతోషంగా ఉంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉంటాం.

-మాధవి, తొట్టంబేడు మండలం, లబ్ధిదారురాలు

నువ్వే మా ధైర్యం!



నిత్యావసర సరుకులతో వరద బాధితురాలు

- మిచాంగ్‌ను దీటుగా ఎదుర్కొన్న ప్రభుత్వం
- విస్తృతంగా సహాయక చర్యలు
- అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తం
- వరద సాయంపై హర్షం వ్యక్తం చేస్తున్న బాధితులు



వరదయ్యపాళెంలో తుపాను బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

‘నష్టం అంటే వాలిపోతావు. కష్టం అంటే కరిగిపోతావు. బాధితుల కన్నీళ్లు తుడుస్తావు. సాయం చేయడానికి సర్వశక్తులూ ఒడ్డుతావు. యంత్రాంగంతోపాటు నేతలనూ అప్రమత్తం చేస్తావు. ప్రాణనష్టం లేకుండా.. పంట నష్టం వాటిల్లకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటావు.. జగనన్నా.. నీకు నువ్వేసాటన్నా..?’ అంటూ వరద బాధితులు ఆనంద భాష్పాలు రాల్చుతున్నారు. పెను ఉపద్రవంలోనూ దేవుడిలా దిగివచ్చి వరాలు కురిపిస్తావంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. నాడు కోవిడ్ సమయంలోనూ.. నేడు విధ్వంసం సృష్టించిన మిచాంగ్ తుపాన్‌ను ఎదుర్కొన్న తీరును తలుచుకుని మురిసిపోతున్నారు. పునరావాస కేంద్రాల్లో కల్పించిన వసతులు, ఇంటికి వెళ్లేటప్పుడు పంచిన ఆత్మీయతను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నీవిచ్చే భరోసాతోనే ధైర్యంగా బతికేస్తున్నామంటూ సంతోషం వెళ్లగక్కుతున్నారు.

– తిరుపతి తుడా/ తిరుపతి సిటీ/ సైదాపురం/ సూళ్లూరుపేట రూరల్/ నాయుడుపేట

అక్కున చేర్చుకున్నారు



తుపాన్ కారణంగా మా ఇంట్లోకి నీరు వచ్చింది. ఎక్కడ ఉండాలో తెలియ లేదు. ఆ సమయంలో రెవెన్యూ అధికారులు అక్కున చేర్చుకున్నారు. సురక్షితంగా పాదుపు కార్యాలయానికి తీసుకెళ్లి, అక్కడ అన్ని వసతులు సమకూర్చారు. తిరిగి ఇంటికి వచ్చే సమయంలో సీఎం జగనయ్యా పుణ్యమా అని నాకు రూ.2,500 నగదుతో పాటు బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు.

- చిట్టేటి వెంగాలమ్మ, సైదాపురం ఎస్టీకాలనీ,

ఏ కష్టమూ రానివ్వలేదు



నాకు ఇల్లు లేదు. పోలేరమ్మ గుడి వద్ద ఉంటున్నాను. వర్షాలకు అధికారులు వచ్చి నాతో పాటు మరో ఐదు కుటుంబాల వారిని సమీపంలోని పాదుపు కార్యాలయంలోకి చేర్చారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశారు. మూడు రోజుల పాటు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనం వడ్డించారు. ముఖ్యమంత్రి జగనయ్య పుణ్యమా అని తుపాను నష్టపరిహారం కింద నాకు రూ.వెయ్యి నగదుతోపాటు నిత్యావసర సరుకులు కూడా అందించారు. **- చిగురుపాటి కృష్ణయ్య**

సకాలంలో ఆదుకున్నారు



నేను పార్వతీపురంలో గుడిసెలో నివసిస్తున్నాను. నా భర్త, కుమారుడు చనిపోయారు. నగరంలో పలు ఇళ్లల్లో పాచిపని చేసుకుంటూ ఒంటరిగా జీవిస్తున్నాను. రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి ఇంట్లోకి పూర్తిగా నీరు చేరింది. బియ్యం, కూరగాయలు, వంట సామాన్లన్నీ మునిగిపోయాయి. దిగులుపడి ఏడ్చుకుంటూ రోడ్డుపైన నిలబడ్డాను. వెంటనే మా ఇంటి దగ్గర ఉన్న వలంటీర్ నాదగ్గరకు వచ్చి నన్ను దగ్గర్లోని పాఠశాలకు తీసుకుని వెళ్లి మూడు రోజులు పాటు భోజన వసతి కల్పించారు. వర్షం తగ్గిన వెంటనే నాకు రూ.2,500 ఇచ్చి ఇంటి దగ్గర వదిలారు. నగదుతో పాటు 20 కిలోల బియ్యం, ఉల్లిపాయలు, కందిపప్పు, కూరగాయల కిట్‌ను అందజేశారు. నా ప్రాణాలను కాపాడిన జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటా.

-సౌభాగ్యమ్మ, పార్వతీపురం, తిరుపతి

ప్రభుత్వానికి రుణపడి ఉంటాం




నేను, నా భార్య లక్ష్మీపురం దిగువ ప్రాంతంలో నివసిస్తున్నాం. మేము కూలి పనిచేసుకుంటూ జీవిస్తున్నాం. తుపాను కారణంగా మా ఇల్లు పూర్తిగా మునిగిపోయింది. ఇంట్లోని వంటసామాన్లు, ఫ్రిడ్జ్, టీవీ, బియ్యం తడిచిపోయాయి. ఇంట్లో మోకాటి లోతు నీరు చేరింది. ఉత్త చేతులతో రోడ్డున పడ్డాం. విషయాన్ని సచివాలయ సిబ్బందికి తెలియజేశాం. వెంటనే మమ్మల్ని పునరావాస కేంద్రానికి తరలించారు. మూడు రోజుల పాటు మాకు మూడు పూటలా మంచి భోజనం, వసతి ఏర్పాటు చేశారు. మా వలంటీర్ ప్రతి గంటకూ నా దగ్గరకు వచ్చి క్షేమసమాచారాలు తెలుసుకున్నారు. వర్షం ఆగిన తర్వాత మాకు రూ.2,500 నగదు ఇచ్చి ఇంటివద్దకు చేర్చారు. బియ్యంతో పాటు నిత్యావసర సరుకుల కిట్‌ను అందజేశారు. సీఎం జగనన్నకు ధన్యవాదాలు. **-రాజ్‌కుమార్, లక్ష్మీపురం లోతట్టు ప్రాంత నివాసి, తిరుపతి**

మనసున్న మారాజు జగన్



ఎన్నో తుపాన్లు చూశాను. ప్రత్యేక శిబిరాలకు వెళ్లాను. అప్పుడు వాటిల్లో ఎలాంటి వసతులు ఉండేవి కావు. ఇప్పుడు వచ్చిన తుపానుకు మూడు రోజుల పాటు పునరావాస కేంద్రంలో ఉన్నాను. జగనయ్య పుణ్యమా అని మాకు కావాల్సినన్ని వసతులు కల్పించారు. ఉదయం నుంచి రాత్రి వరకు భోజనం, టిఫిన్లు పెట్టారు. ఇంటికొచ్చే సమయంలో నాకు రూ.2,500 నగదుతో పాటు నిత్యావసర సరుకులు కూడా అందించారు. ముఖ్యమంత్రి జగనయ్య మనసున్న మారాజు.

- మల్లికా పోలయ్య, ఎస్టీకాలనీ, సైదాపురం



మీ ఆప్తుల అంత్యక్రియలు, నిర్యాణం సమాచారం వర్ధంతి, జయంతిల నివాళులు ప్రకటనల కోసం సంప్రదించండి.

మీ ఉన్నతికై శ్రమించిన ఆత్మీయుల జ్ఞాపకాలు, నివాళులు బంధుమిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు సమాచారం తెలియజేసే అవకాశం.

సాక్షి దినపత్రికలో అంతిమయాత్ర, శ్రద్ధాంజలి, వర్ధంతి, జ్ఞాపకార్థం తదితర ప్రకటనలు కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

SAKSHI

99122 20586, 9951602971

Mail id: tptadvtsakshi@gmail.com

ఆడుదాం ఆంధ్రా పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్లు, ట్రోఫీలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను, విజేతలకు అందించే ట్రోఫీలను ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆవిష్కరించారు. గురువారం తుమ్మలగుంటలోని చెవిరెడ్డి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి మాట్లాడుతూ గ్రామ, వార్డు స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఐదు అంచెలుగా నిర్వహించే పోటీలలో ప్రతిఒక్క క్రీడాకారుడూ పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. ప్రభుత్వం క్రీడాకారులకు మంచి భవిష్యత్తును కల్పించాలన్న సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకుందన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకుంటే అందుకు తగిన క్రీడా సామగ్రిని కూడా పూర్తి ఉచితంగా ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఈనెల 15 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్టు వెల్లడించారు. అనంతరం తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సరదాగా ఆడుకునే కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, క్రికెట్ ఆటలను ప్రధానంగా ఇందులో పొందుపరచడం జరిగిందన్నారు. ఈ ఆటలు తెలిసిన క్రీడాకారులు పోటీలకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీఈటీల సంఘం కార్యదర్శి బొందు సుబ్రమణ్యంరెడ్డి, స్విమ్మింగ్ కోచ్ చక్రవర్తి, సయ్యద్‌సాహెబ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

GROUP-2 Posts: 897

నోటిఫికేషన్ పై అవగాహన సదస్సు

రేపు @ 9 AM జియోగ్రఫీ లెజెండ్ శివాజి సార్

నారాయణ అకాడమి

7337292177/8978485559

ANNAMACHARYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES: TIRUPATI

(AUTONOMOUS)

Accredited by NAAC in "A" grade, Accredited by NBA, New Delhi

Venkatapuram (V), Karakambadi Road, Renigunta (M), Tirupati - 517 520, Chittoor (A.P)

AP EAPCET/ECET/ICET/PGECET CODE: AITT

MBA & MCA SPOT ADMISSIONS 2023-24

Eligible candidates for admission into I Year MBA &MCA who have not taken admission in any college can attend **Spot Admissions at 10.00 a.m. on 12.12.2023** at the Institute premises with all original documents. Once candidate is allotted seat, he/she should complete the admission process by submitting the declaration and payment of fee on the same day. Interested and Eligible candidates can approach the Admin office / Contact the office on : **9701591084.**

Date: 08-12-2023

PRINCIPAL

క్లుప్తంగా

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ఆటో

- ఇద్దరికి తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి విషమం



నుజ్జునుజ్జయిన ఆటో

చంద్రగిరి: విద్యుత్ స్తంభాన్ని ఆటో ఢీకొన్న ఘటనలో ఇద్దరు తీవ్రగాయాలపాలయ్యారు. ఈ ఘటన గురువారం పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారి తొండవాడ సమీపంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు... మండలంలోని పాతశానంబట్ల దళితవాడకు చెందిన నాగరాజు, రాజేష్ మద్యం సేవించి చంద్రగిరి నుంచి శానంబట్లకు ఆటోలో పయనమయ్యారు. మార్గ మధ్యంలో ఆటో అదుపుతప్పి సర్వీసు రోడ్డుకు సమీపంలోని విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవరు నాగరాజు మెడకు, రాజేష్ తలకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను ప్రైవేటు వాహనంలో ఆస్పత్రికి తరలించారు. ఇందులో నాగరాజు పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

షార్ట్ సర్క్యూట్



కాలిపోయిన గృహోపకరణాలు

గూడూరురూరల్: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ ఇంట్లో గృహోపకరణాలతో పాటు సుమారు రూ.1.5 లక్షల విలువ చేసే ఆస్తి నష్టం వాటిల్లినట్టు బాధితులు వాపోయారు. స్థానికుల వివరాల మేరకు.. పట్టణంలోని నలజాలమ్మ వీధిలో నివాసం ఉండే ఎస్‌కే యాసిన్ పంబ్లర్ పనిచేసుకుంటూ జీవిస్తున్నాడు. తుపాను కారణంగా గత మూడు రోజులుగా విద్యుత్ సరఫరా లేక పోవడంతో అన్నీ స్విచ్ఛాఫ్ చేసి ఉన్నాయి. గురువారం విద్యుత్ రావడంతో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లోని గృహోపకరణాలు కాలిబూడిదయ్యాయి. దీంతో సుమారు రూ.1.5 లక్షల ఆస్తి నష్టం వాటిల్లినట్టు బాధితుడు వాపోయాడు.

ప్రతి కుటుంబాన్నీ ఆదుకుంటాం



వరదయ్యపాళెంలో నీట మునిగిన వరి పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

వరదయ్యపాళెం: తుపాన్ కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబాన్నీ ఆదుకుంటామని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. గురువారం వరదయ్యపాళెంలో నీట మునిగిన వరి పంటను ఆయన వ్యవసాయశాఖ అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పునరావాస కేంద్రాలకు తరలించిన 850 కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా సత్యవేడు నియోజకవర్గంలో తుపాన్ కారణంగా పెద్ద ఎత్తున నష్టం వాటిల్లిందని, నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఎక్కడికక్కడ రాకపోకలు స్తంభించాయని చెప్పారు. శనివారానికి పంట నష్టం, కూలిన ఇళ్ల వివరాలను జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు. విపత్తు జరిగిన వెంటనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తక్షణ సాయం, నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం అందజేశారని కొనియాడారు. మండల కన్వీనర్ దయాకర్‌రెడ్డి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు దామోదర్‌రెడ్డి, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ తిలక్‌బాబు, జేసీఎస్ కన్వీనర్ చిన్న, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చంద్రారెడ్డి, సర్పంచులు జ్యోతి, సత్యవేణి, శ్రీధర్‌రెడ్డి, వైఎస్సార్ యూత్ కన్వీనర్ వినోద్‌యాదవ్, తహసీల్దారు గౌరీశంకర్‌రావు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యంరాజు, ఏవో సుహర్లత పాల్గొన్నారు.

సురక్ష..పేదలకు రక్ష



జగనన్న సురక్ష క్యాంపులో జిల్లా అధికారులు

జనవాక్కు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా అధికారులు ముందుకు సాగుతున్నారు. ఓ అడుగు సంక్షేమం వైపు వేస్తూనే మరో అడుగు అభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తున్నారు. స్పందనలో వచ్చే సమస్యలే కాకుండా అక్కడక్కడా మిగిలిపోయిన ఒకటి రెండు శాతం అర్హుల సమస్యలను జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా అక్కడికక్కడే పరిష్కరించారు. ఆ క్యాంపుల్లో ఇంటి వద్దకే వచ్చి రేషన్‌కార్డులు, ఆధార్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు తదితర 26 అంశాలకు చెందిన సర్టిఫికెట్లు అందించి ప్రజల మన్ననలు అందుకున్నారు. సమస్యల పరిష్కారంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చూపుతున్న చొరవపై లబ్ధిదారులు సర్వత్రా అభినందనలు కురిపిస్తున్నారు.

– తిరుపతి అర్బన్

రెండు రోజులకే మేరేజ్ సర్టిఫికెట్



మ్యారేజ్ సర్టిఫికెట్ కోసం పుత్తూరు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు సంప్రదించాం. చలానాతో పాటు పూలమాల మార్పిడి, సాక్షులు, పెళ్లి జరిగినట్లు రుజువులతో పాటు కల్యాణ మండపం రసీదులు సమర్పిస్తే వారం రోజులకు ఇస్తామని చెప్పారు. తర్వాత మా వలంటీర్‌ను సంప్రదించాం. సచివాలయంలో మా ఇద్దరి ఆధార్ జిరాక్స్‌లు, పెళ్లి పత్రిక, వయస్సు నిర్ధారణ సర్టిఫికెట్లు ఇచ్చాం. రెండో రోజే జగనన్న సురక్ష సమావేశంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సమక్షంలో మ్యారేజ్ సర్టిఫికెట్ అందించారు. ఎంతో సంతోషంగా ఉంది.

– మ్యారేజ్ సర్టిఫికెట్ చూపుతున్న నవ దంపతులు కుబేర్ నారాయణ, గజలక్ష్మి, నారాయణవనం మండలం

రూపాయి ఖర్చులేకుండానే..



గత జూలైలో నా భార్య సిద్ధమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఇనుగుంట సచివాలయంలో నా భార్య మరణ ధ్రువీకరణపత్రం కోసం వలంటీర్లతో కలిసి దరఖాస్తు చేసుకున్నా. గతంలో ఎన్నడూలేని విధంగా అధికారులు మూడు రోజుల్లో మరణ ధ్రువీకరణ పత్రాన్ని ఇంటికే తీసుకొచ్చి ఇచ్చారు. సచివాలయ వ్యవస్థతో మండల కార్యాలయంతో పనిలేకుండా పనులు జరుగుతున్నాయి.

– ఎం.పోలయ్య, రావిపాడు పంచాయతీ, ఓజిలి మండలం

బిడ్డకు బర్త్ సర్టిఫికెట్ వచ్చింది



నా బిడ్డ 2020లో పుట్టింది. అప్పట్లో పేరు పెట్టిన తర్వాత బర్త్ సర్టిఫికెట్ ఇస్తామన్నారు. తర్వాత రెండేళ్లు గడిచిపోయాయి. అయినా సర్టిఫికెట్ రాలేదు. జగనన్న సురక్షలో దరఖాస్తు చేసుకున్నాను. వెంటనే సచివాలయ సిబ్బందే ఇంటికి వచ్చి బర్త్ సర్టిఫికెట్ ఇవ్వడం సంతోషమనిపించింది.

– గద్దం లక్ష్మి, వల్లిపేడు గ్రామం, చిల్లకూరు మండలం

అద్భుత పాలన



జగనన్న సురక్ష క్యాంపులను ఏర్పాటు చేసి ఇంటి ముంగిటకే వచ్చి అవసరమైన సర్టికెట్లు ఇస్తున్నారు. ప్రజలు ఏ కార్యాలయానికీ వెళ్లకుండా అవసరమైన సర్టిఫికెట్లను గంటల వ్యవధిలోనే వలంటీర్లు ఇంటి వద్దకు తెచ్చి ఇవ్వడం అద్భుతంగా భావిస్తున్నాం. ఇటువంటి వినూత్న పథకాలు సీఎం జగనన్న ప్రభుత్వానికే సాధ్యం. మా కుటుంబానికి 9 సర్టిఫికేట్లు వచ్చాయి.

– డీ.నబిసాహెబ్, రామాపురం గ్రామం, పిచ్చాటూరు మండలం

తుపాన్ బాధితులకు అండ



దుర్గిపేరిలో మృతిరాలి కుటుంబానికి సిపాయి భరోసా అందజేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

ఏర్పేడు: మిచాంగ్ తుపాను బాధితులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం తెలిపారు. గురువారం మండలంలోని ఇసుకతాగేలి పంచాయతీ పరిధిలోని రామాపురం ఎస్టీ కాలనీలో 35 కుటుంబాలకు నిత్యావసర సరకులు, పాగాలి పంచాయతీ పరిధి కృష్ణంపల్లె గ్రామంలో మృతురాలు సులోచనమ్మ కుటుంబానికి సిపాయి భరోసా కింద 40 రకాల నిత్యావసర సరకుల పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ తుపాన్ ప్రభావంతో నష్టం వాటిల్లిన జిల్లాలను సీఎం జగనన్న అన్ని విధాలా ఆదుకుంటున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగానే శుక్రవారం సీఎం నెల్లూరు జిల్లాలోని పలు ప్రాంతాలలో పర్యటించి బాధితులను పరామర్శిస్తారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, సర్పంచ్‌లు గురవమ్మ, రాజేశ్వరి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్యయాదవ్, డాక్టర్ బాబు, ఎంపీటీసీ కృష్ణవేణి, మాజీ ఎంపీటీసీ మునిరత్నంరెడ్డి, నాయకులు కందాటి ప్రభాకర్‌రెడ్డి, దామోదరంరెడ్డి, పెంచలరెడ్డి, బలరామిరెడ్డి, మునిరామిరెడ్డి పాల్గొన్నారు.

నిల్వ ఉన్న నీటిని తొలగించండి



దశరథరామిరెడ్డి, ఉద్యానశాఖ జిల్లా అధికారి

తిరుపతి అర్బన్: తుపాన్ ప్రభావంతో పంటల్లో నిల్వ ఉన్న వర్షపు నీటిని వెంటనే తొలగించాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి దశరథరామిరెడ్డి రైతులకు సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో మొత్తంగా 67,500 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగులో ఉన్నట్టు వెల్లడించారు. అయితే పలుచోట్ల పంట నష్టం జరిగిందని, దీనిపై సర్వే చేస్తున్నట్లు వెల్లడించారు. మామిడికి సంబంధించి ముందుగా పొలంలో నీరు నిల్వ ఉండకుండా తొలగించాలన్నారు. నిమ్మకు బంక తెగులు వచ్చే అవకాశం ఉందని, నివారణకు బోర్డో మిశ్రమం లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి కొమ్మలు తడిచేలా పిచికారీ చేయాలని చెప్పారు. కూరగాయల తోటల్లో (మిరప, టమాటా, వంగ, బెండ) నిల్వ ఉన్న నీటిని వెంటనే తొలగించాలన్నారు. తర్వాత 19.19.19 లేదా 13.0.45 లేదా యూరియా వంటి పోషకాలను పిచికారీ చేయాలని చెప్పారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే వైఎస్సార్ రైతు భరోసా కేంద్రల్లోని ఉద్యానశాఖ అసిస్టెంట్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



పుష్పరాణి మృతదేహం

ఏర్పేడు: మండలంలోని గోపాలపురం వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతిచెందింది. ఏర్పేడు సీఐ శ్రీహరి అందించిన వివరాలు.. నెల్లూరు మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌కు సమీపంలోని కపాటిపాళెంకు చెందిన మార్టిన్, ఆయన భార్య పుష్పరాణి(48) ద్విచక్ర వాహనంపై తిరుపతికి బయలుదేరారు. మార్గ మధ్యంలో గోపాలపురం వద్ద రోడ్డు పక్కన ఉన్న కంకరపైకి ఎక్కించడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి పుష్పరాణి కిందకువాలి రోడ్డుపై పడింది. అదే సమయంలో వెనుక వైపు నుంచి వచ్చిన ట్రిప్పర్ ఆమెపైకి ఎక్కడంతో పుష్పరాణి అక్కడికక్కడే మృతిచెందింది. కేసు దర్యాప్తులో ఉంది.

మాతృభూమికి విశిష్ట సేవలు



బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న డీఆర్‌ఓ పెంచల కిషోర్

తిరుపతి అర్బన్: సైనికులు మాతృభూమికి విశిష్ట సేవలు అందిస్తున్నారని డీఆర్వో పెంచల కిషోర్ అన్నారు. గురువారం త్రిసాయుధ దళాల పతాక దినోత్సవాన్ని కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణకు వారు చేస్తున్న సేవలను కొనియాడారు. జవాన్లు త్యాగాన్ని స్మరించుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. దేశంలోని ప్రతిపౌరుడు వారికి పెద్దఎత్తున వారికి విరాళాలు అందిస్తూ అండగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సైనిక సంక్షేమ పర్యవేక్షకులు రజాక్ ఖాన్, వెంకట ప్రమోద్, వినాయక్‌రెడ్డి, వరదరాజులు, ఆనంద్‌రెడ్డి, కేసీ రెడ్డి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటర్ల నమోదు

తిరుపతి అర్బన్: ఓటర్ల నమోదు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని ఎన్నికల రోల్ అబ్జర్వర్, ఉన్నత విద్య రాష్ట్ర కమిషనర్ పోలా భాస్కర్ అన్నారు. గురువారం ఆయన కలెక్టరేట్‌లో ఈఆర్‌ఓలు, రాజకీయ పార్టీ నేతలతో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ 2024 ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఆర్‌ఓలు, బీఎల్‌ఓలు సమిష్టిగా ఎన్నికల ప్రక్రియకు పని చేయాలని చెప్పారు. ప్రతి పోలింగ్ బూత్‌లో బీఎల్‌ఓలు ఓటర్ల నమోదు పక్రియను నిశితంగా పరిశీలించాలని తెలిపారు. ఎవరికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల పరిధిలో వారు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ నెల 9వ తేదీలోపు ఓటరు జాబితాకు సంబంధించిన మార్పులు చేర్పుల క్లైమ్స్‌ను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితాను విడుదల చేయడం జరుగుతుందన్నారు. క్లైముల విషయంలో ఈఆర్‌ఓలు, బీఎల్‌ఓలు జాగ్రత్తగా ఓటర్ల ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూసుకోవాలని, మరణించిన వ్యక్తులకు సంబంధించి, తగిన ధ్రువీకరణ పత్రాలను సరి చూసుకోవాలని వివరించారు. సమావేశంలో ఈఆర్‌ఓలు హరిత, శ్రీనివాసులు, రవిశంకర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర రెడ్డి, తహశీల్దార్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్నికల రోల్ అబ్జర్వర్, ఉన్నతవిద్య రాష్ట్ర కమిషనర్

ముంపు ప్రాంతాల పరిశీలన



బాలిరెడ్డిపాళెంలో వరద బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు



బాలిరెడ్డిపాళెంలో సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

వాకాడు: మండలంలోని బాలిరెడ్డిపాళెం వద్ద స్వర్ణముఖి వరద ఉధృతితో ముంపునకు గురైన ప్రాంతాలను గురువారం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వివరాలు సేకరించారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను కలెక్టర్‌తోపాటు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ పరిశీలించారు. గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు వరద ప్రభావిత ప్రాంతమైన బాలిరెడ్డిపాళెంలో కోతకు గురైన ప్రాంతాన్ని పరిశీలించారు.

అన్ని గ్రామాలకు విద్యుత్ పునరుద్ధరణ

- వంద శాతం పూర్తయిన పనులు
- అధికారులు, సిబ్బంది సేవలు ప్రశంసనీయం
- ఎస్పీడీసీఎల్ సీఎండీ సంతోషరావు



కేవీబీ పురం మండలంలో పడిపోయిన విద్యుత్ లైన్లను పరిశీలిస్తున్న సీఎండీ సంతోషరావు

తిరుపతి రూరల్ : భారీ వర్షాల కారణంగా తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో విద్యుత్ వ్యవస్థ అతలాకుతలమైందని దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఎస్పీడీసీఎల్) సీఎండీ సంతోషరావు తెలిపారు. దాదాపు 11.53 లక్షల సర్వీసులకు విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, వందలాది మంది ఉద్యోగులు, సిబ్బంది యుద్ధ ప్రాతిపాదికన పనులు చేపట్టి గురువారం సాయంత్రానికి వంద శాతం విద్యుత్ సరఫరాను పునరుద్ధించినట్లు పేర్కొన్నారు. ఆయన నెల్లూరు, తిరుపతి జిల్లాలోని వరద ప్రాంతాల్లో పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వరద ఉధృతి కొనసాగుతున్న ప్రాంతాల్లో కూడా సంస్థ అధికారులు, సిబ్బంది రేయింబవళ్లు శ్రమించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం ప్రశంసనీయమన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గృహ, తాగునీటి సరఫరా కోసం అవసరమైన విద్యుత్ సర్వీసులను పునరుద్ధరించామన్నారు. నీటి ప్రవాహం తగ్గిన తర్వాత శాశ్వత ప్రాతిపదికన మరమ్మతు పనులను పూర్తి చేస్తామని తెలిపారు. విద్యుత్ సమస్యలపై వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333 కాల్ చేయవచ్చని, అదేవిధంగా సంస్థ వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేసి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని వివరించారు.

తైక్వాండోలో విద్యార్థినుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులతో వీసీ భారతి, రిజిస్ట్రార్ రజని

తిరుపతి సిటీ: కర్ణాటకలోని గ్రాండ్ బ్రిక్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 2వ తేదీ నుంచి జరిగిన ఓపెన్ నేషనల్ తైక్వాండో చాంపియన్ షిప్–2023 పోటీల్లో శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ విద్యార్థినులు ప్రతిభ చూపి పతకాలు గెలుచుకున్నారు. అండర్–45 వెయిట్ కేటగిరీలో న్యాయవిభాగం విద్యార్థినులు దివ్య, పూజ, కాంస్య పతకాలను సాధించగా, అండర్–57 వెయిట్ కేటగిరీలో పూజ కాంస్య పతకం , అండర్–62 వెయిట్ కేటగిరీలో లావణ్య కుమారి కాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా వర్సిటీ వీసీ ఆచార్య భారతి, రిజిస్ట్రార్ ఆచార్య రజిని, వ్యాయామ విభాగాధిపతి డాక్టర్ సారా సరోజిని గురువారం విద్యార్థులను, కోచ్ రమణన్‌ను అభినందించారు.

గల్లంతైన బాలుడి మృతి



వాగులో కొట్టుకుపోయిన బాలుడు నిఖిల్ మృతదేహం

తిరుపతి మంగళం: తిరుపతి అర్బన్ మండలం, మంగళం సమీపంలోని పీఎస్ఎన్ గార్డెన్స్ వద్ద గత రెండు రోజుల క్రితం వాగులో గల్లంతైన నిఖిల్(10) మృతదేహం గురువారం లభ్యమైంది. తిరుచానూరు పోలీసులు, రెవెన్యూ అధికారులు బృందాలుగా విడిపోయి తీవ్రంగా గాలించారు. ఈ మేరకు అన్నాసామిపల్లి సమీపంలో ఓ చెట్టు ఏర్లకు బాలుడు తగులుకుని మృతిచెంది ఉండడాన్ని గుర్తించారు. ఆపై మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం రుయా ఆస్పత్రికి తరలించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR
- Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629

ONE SITTING
- 10th, ఇంటర్ (All గ్రూప్స్), Govt. బోర్డు ద్వారా పై చదువులకు, ప్రమోషన్‌కు ఇవ్వబడును. Pass కానిచో Fee వాపసు. ✆ 9550700116.
- ONE SITTING : 10th, 12th, B.A, B.Com, B.Sc, M.Com, MBA, BBA, B.Tech., BCA, Vetemery/Fisheries/ Dairy Science. (Eligible for Govt Jobs) Cont: ✆ : 73383 76874

TAILORING
- మా వద్ద టైలరింగ్ నేర్పబడును. NP గార్మెంట్స్, నియర్ RTO ఆఫీసు, BCM స్కూలు ప్రక్కన, కరకంబాడి రోడ్, తిరుపతి వాట్సాప్ నెం.7670857579, 9347233407

Services

TOURS & TRAVELS
- నర్మదానది పుష్కరాలకు రైలు యాత్ర. 3.5.24 తేది. 8రోజులు. టికెట్ 1కి 9000/-. 14రోజులు. టికెట్ 1కి 22500/-. వివరాలకు సంప్ర: కె.వాసు. నెల్లూరు. 94913 40504.

Wanted
- తిరుమలలో కర్ణాటక భవన్‌లో హౌస్ కీపింగ్ రూమ్ బాయ్స్ కావలెను. సంప్రదించండి సెల్: 9886548243.
- ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థ & Govt చే Approve పొందిన భీమా సంస్థ నందు పనిచేయుటకు Team Leaders కావలెను. Exp. ఇన్సూరెన్స్/మ్యూచువల్ ఫండ్స్/జనరల్ ఇన్సూరెన్స్ మరియు హెల్త్ ఇన్సూరెన్స్ వారికి ప్రాధాన్యత. ✆ 9505850438
- Jobs for Tally Calling. Location: Chandragiri, Near Chaitanya Techno School, Contact Cell: 7013053283.
- Job opportunities. Sales Advisors required in repuitated TATA Car Dealer Vijayabharathi in Chittoor Showroom, Qualification: Any Graduation, Experience: Freshers / Minimum 6 Months Experience in Any Sales, Salary: 10000 + Attractive Incentives. Call 9866451921 share biodata @ 9866196669.
- స్పాట్ జాయినింగ్. ప్రభుత్వ సంస్థలో అవుట్ సోర్సింగ్ ద్వారా B.Sc/GNM/ ANM & కంప్యూటర్ Op./అటెండర్స్/ITI వాళ్లకు జాబ్స్ కలవు. A:18 to 35. 82979 22999.
- వంట వాళ్ళు=3 (బిరియాని, చపాతి, సంగటి). Field/Helper Job= 5 మంది, జీ: 10 to 20,000+,డీలర్/ఏజెంట్స్/ షాప్/ రూం ఉన్న వారికి అధిక ఆదాయం. 9390900977.
- మా ఆఫీసు న్యూ ప్రాంచైజ్ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్‌టైమ్/ ఫుల్ టైమ్ వర్క్ చేస్తూ 15వేలు అపైన సంపాదించే అవకాశం. సంప్ర: 9177736826
- బాదర బందీలేని స్త్రీ / పురుషులు వాచ్‌మెన్, సెక్యూరిటీ గార్డ్స్, వంటవారు, ఫ్రీ భోజనం / వసతి. జీతం : 13 - 18 వేలు. గోల్డెన్ ఓల్డేజ్ హోమ్, ATP. 8333081276.
- Wanted Female Telecallers Qualification Any Inter/Degree Age Limit : 21 - 45 years. Salary: negotiable, working Location: Master Minds College, Tirupati. Contact: 8978180843, 7036316858
- తిరుపతి, రేణిగుంట, పద్మిక పాలెం రోడ్ ఏరియాలో సెక్యూరిటీగార్డ్స్, లేడీగార్డ్స్, SO, ASO లు బాడీగార్డ్స్ కావలెను. Ex.సర్వీస్‌మెన్స్‌కు ప్రాధాన్యత. మంచిజీతం. సంప్ర: 8500405004, 8985422255
- త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K Ph: 9160900024/ 9640400073

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact
9705444178
9951602970

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని వివేకంగా పరిశీలించి పిదప ప్రత్యుత్తరమివ్వాల్సిందిగా మా పాఠకులకు కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే బాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

APS RTC

టెండరు ప్రకటన

https://www.apsrtc.ap.gov.in లో tenders ... APSRTC ...

No. 02/122(105)/2023-OPTO(T), తేది:06-12-2023

SRI PADMAVATI MAHILA VISVAVIDYALAYAM HOSTEL

(Women's University) TIRUPATI

Tender Notice (Box Tenders)

TENDER NOTICE - PROVISIONS/ RICE / VEGETABLES & MILK FOR SPMVV HOSTEL

Separate sealed tenders (Box Tenders) along with Tender document fee (TDF) are invited from Registered Agencies firms only in and around Tirupati for supply of the following items. Tenderers have to pay the TDF fee Rs. 1,000/-.

Period of Tender From 1st January 2024 to 30th June 2024

1.	Provisions	- 6 Months	Valid from the date of receipt of the order
2.	Rice	- 6 Months	-do-
3.	Vegetables	- 6 Months	-do-
4.	Milk	- 6 Months	-do-

TDF by means of DD to be drawn in f/o Registrar, Sri Padmavati Mahila Visvavidyalayam, Tirupati.

Date of issue of Tender Forms : 08-12-2023 to 19-12-2023
Last Date & Time of receipt of Bids : 19-12-2023 before 05.00 P.M
Date & Time of opening of Bids : 20-12-2023 at 03.00 P.M. for all items
Please visit our website www.spmvv.ac.in for details estt./ SPMVV Hostel/Tenders/ 2023.

REGISTRAR

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED

డ్రైవర్ కావలెను

తిరుపతిలో ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు 6 సంవత్సర ములపై అనుభవం కల్గిన డ్రైవర్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యం.

✆ 8019450540, 6300677131

WANTED

సోలార్ కంపెనీలో పనిచేయుటకు

Front Office : 1 (Lady) (Any Degree)
Area Sales Manager : Male (Any Degree)
Technician : Male (10th Class)

Nakshatra Renewble Energy Pvt. Ltd.,
7671987567, 9391924356
20-1-91/IK, Opp SK Hotel, TML Bypass Road, Tirupati - 517501